# ఆనవాలు

## "శివం"

ఆ పూరి పాకలోనుంచి ఎప్పుడూ నవ్వులు వినిపిస్తూంటాయి. పండగాలేదు, పర్వదినమూ లేదు, ఎప్పుడూ ఆనవ్వులు అట్లా వినవస్తూనే వుంటాయి.

ఆపాక మేముండే డాబా ప్రక్కన. వాళ్ళు మాయింటికి నీళ్ళకు వస్తూంటారు గనక, మా ఆవిడను అడిగాను. అతనికేం పనని? ఎక్కడో ప్రెస్‌లోపనని మావాళ్లు చెప్పారు.

ఆపాకలోంచి మళ్ళీ నవ్వులు వినవస్తూండగా, మా ఆవిడ గొడవచెయ్యడం మొదలు పెట్టింది—"ఏమండీ? ఆ చిల్లర బాకీలన్నీ అట్లాగే వున్నాయి..." అంటూ.

"అబ్బబ్బ! మళ్ళీ మొదలెట్టావు ఆ సొదంతా. ఇవ్వేళనే ఎక్కడో తెచ్చి పారవేస్తా...నన్ను విసిగించకు," అని విదిలించి సోమేశ్వరాన్ని వెతుక్కుంటూ వాళ్ళఇంటికి వెళ్లాను. 'ప్రెస్' లో వుంటారని ఆవిడ యిచ్చిన సమాధానం విని, మళ్లా ఆ ప్రెస్‌కు బయలుదేరాను.

అందంగా అమర్చిన మేజాముందు, ఓ కుర్చీలో కూర్చుని వున్నాడు ఠీవిగా సోమేశ్వరం.

"ఏమిటోయి, ఈ అదృష్టం ఎప్పటి నుంచి!" అన్నాను.

"సరిలే! ఇందులో నేను వర్కింగ్ పార్టనర్‌గా నీకు తెలియదావేం? ఆర్నెల్ల నుంచీ."

"అహా! నష్టంలేదుకదా! నెలకేమాత్రం గిడుతోంది నీవాటాకి?"

"ఏదో రెండువందలు గిడతాయి. మేనేజ్‌మెంటు చేస్తున్నందుకు మరో 200 ఇస్తారు."

"ఎంత అదృష్టమోయి!" అనేసి నాలుక కరుచుకున్నాను.

అదృష్టవంతుడిని, అదృష్టవంతుడంటే, మనం ఎక్కడ దిష్టికొడతామో అన్నట్లు వెంటనే చచ్చుమొహంపెట్టి, తన దురదృష్టాన్ని వర్ణిస్తాడు. సరిగ్గా సోమేశ్వరం కూడా అపనే చేశాడు.

అతడి దురదృష్టాన్నిగురించి వినడానికి సిద్ధపడుతూ, బల్లమీది 'గోల్డుఫ్లేక్ టిన్' లోని ఓసిగరట్ తీసి వెల్గించుకున్నాను.

"ఇదంతా అదృష్ట మనుకుంటున్నారా? ఈ 'వర్కర్స్' ని ఒక్క నెలరోజులు 'మేనేజ్' చేసిచూడు-తెలుస్తుంది! అసలు ప్రెస్ మూసేసుకుని ఎక్కడకైనా వెళ్ళిపోతే బాగుండు ననిపిస్తుంది. అబ్బబ్బ! వీళ్ళతో మహా చెడ్డచికాకులే!" అన్నాడు.

"అదేం, సరిగా పనిచెయ్యరా?" అడిగాను.

"పనెందుకు చెయ్యరూ, చేస్తారు. కాని వీళ్ళుచేసే గొడవలు భరించలేము. వీళ్ళకు తోడు 'ఎలెక్ట్రిక్ కరెంట్' ఒకటి సరిగా సప్లయిఅయిచావదు. 'ఎక్స్ట్రా'పని చెయిద్దామనుకున్న రోజున సరిగ్గా కరెంటు బందయి ఊరుకుంటుంది! ఇంకఆ 'మెషీన్స్' వున్నాయి లోపల! అకస్మాత్తుగా వాటికేదో రోగం వస్తుంది! ఒకరోజు ఒకో 'భాగం' వదులయి పోవడమో, విరిగి పోవడమో, అదృశ్యమయి పోవడమో జరుగుంది. దానితో నాలుగయిదు గంటలు పని పాడు! 'మెకానిక్' వూళ్ళోకివెళ్ళి అది తీసుకొచ్చి బిగించేవరకు పనంతా నిల్చిపోవలసిందే! ఒక్కగంటపని ఆగితే ఎంత నష్టమో తెలుసా-"

"నమస్కారమండి," నల్లగా పొట్టిగా వున్నాయన ఒకాయన నమస్కరించాడు.

"ఓ-మీ రా...రండి. కూర్చోండి. రాములుగారూ!"

రాములుగారు కుర్చీ మీద కూర్చున్నాడు గాని, ఆవెనకే మాసినచొక్కా, గెడ్డమూ, ఖాకి నిక్కరు వ్యక్తి వినయంగా నిలబడే వున్నాడు.

"మన బాబూరావు విషయం మాట్లాడదామని వచ్చాను. దీనికేదో సంజాయిషీ యిమ్మన్నారుట తమరు.?" అంటూ నాలుగయిదు కాగితాలు కలసివున్న బొత్తిని ఆరాములుగారు సోమేశ్వరానికి అందించాడు.

నేను కొంచెం కుతూహలంతో గమనించసాగాను.

"సంజాయిషీ అడిగింది నేను కాదు. మా పార్ట్నర్ అయివుంటాడు. అయినా నేనడిగినట్లే!" అంటూ కాగితాలన్నీ చూశాడు సోమేశ్వరం.


ఇంతలో ఒకాయన లోపలనుండి వచ్చి 'ఆ! నేనే అడిగాను.ఏమోయి,బాబూరావు, నిన్న సంజాయిషీ యిమ్మంటే మాట్లాడకుండా అట్లా వెళ్ళిపోయావే-ఏమిటూ తలబిరుసుతనం"?

బాబూరావు తలవంచుకున్నాడు మౌనంగా. బక్కచిక్కివున్న. అతడివైపు చూశాను. ముఖం ఏదో జ్వరం తగిలిన వాడిలా అస్వస్థుడిది మాదిరిగా అగుపిస్తోంది.


"ఏం మాట్లాడవేం?"

అతను అప్పటికీ మాట్లాడలేదు.

"అయిన దానికీ కాని దానికీ సెలవులు పెట్టెయ్యడం, ఏమిటయ్యా యిదంటే 'యూనియన్' వాళ్ళను పిల్చుకు రావడం?



స్టాన్‌వాక్ స్కాలర్‌షిప్‌పై అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళిన ఆంధ్ర విద్యార్థి శ్రీ చెలుకుపల్లి ఈశ్వర నెహ్రూ. న్యూయార్కు కొలంబియా విశ్వవిద్యాలయం (న్యూయార్కులో) భూగర్భ శాస్త్రంలో శిక్షణ పొందుతారు. భారత ప్రభుత్వం వీరితోపాటు మరి ఇద్దరు విద్యార్థులను కూడా అమెరికా పంపింది.




"మీ రాబోయే చిత్రంలో వారిని హీరోగా బుక్ చేయడానికి వీలువుండదేమో! వారు ఈవేళ అధ్యక్షత వహిస్తున్న మన మంత్రిగారు!"

## ★ అవసరాలు ★

ఇదేనా నీకు తెల్సింది? సంజాయిషీ యివ్వడం తెలియదేం?"

"కోప్పడకండి గోపాలరావుగారూ! అతని వంట్లో బాగుండక సెలవుపెట్టాడు. నిన్నకూడా అతను రావలసినదికాదు గాని మీరేమన్నా అంటారని భయపడి వచ్చాడు. అట్లాగే రోగంతో సాయంత్రం వరకు పని చేశాడు."

"అదిసరేనండి. సంజాయిషీ అడిగితే కాగితం జేబులో పెట్టకుని మాట్లాడక వెళ్ళిపోతాడేం నిన్న" గోపాలరావు యింకా మండిపడుతూనే అన్నాడు.

"ఆ కాగితం పుచ్చుకుని మీరేమన్నా చర్య తీసుకుంటారేమోనని భయపడ్డాడు, అంతే. వాడికి ఏం రాయాలో, ఎట్లా రాయాలో తెలియదు చూడండి," అన్నాడు రాములుగారు వినయంగా.

"అంటే మాకు చర్య తీసుకోడంతప్ప మరేమీ పని లేదన్నమాట! అసలు ఈ ఆరు నెలల్లో అతనెన్నాళ్లు సెలవు పెట్టేడో చూడండి. 20 రోజులు. ఇట్లా ముప్ఫయి మంది వర్కర్లు రోజుకి నలుగురు చొప్పున సెలవు చీటీలు పంపిస్తూవుంటే మా ప్రెస్సు పనిచెయ్యాలా — మూసుకోవాలా? ఆ-మీరే చెప్పండి? పోనీ ముందుగా చెబితే ఫర్వాలేదు...కొందరు అసలు చీటీయే పంపరు. కొందరు మనిషిచేతన్నా కబురంపించరు. ఎట్లా చెప్పండి?"

"అనవసరంగా సెలవుపెడితే వాళ్ళకు మాత్రం జీతం నష్టం కాదండి? ఎంతో అవసరం వుంటేనే వాళ్లూ పెడతారు. ఒకసారి వాళ్ళ అమ్మకు జబ్బుచేస్తే సెలవు పెట్టాడు-8 రోజులు. ఆవిడ పోయింది తీరా. అప్పుడు మరో 3 రోజులు. తర్వాత భార్యా పిల్లలకు 'ఫ్లూ' వచ్చింది. అప్పుడు చేసే పెద్దదిక్కు లేక 4 రోజులు. యీ మధ్య తనకి జ్వరంవచ్చి రెండు రోజులు. యిట్లాగే అవసరం వస్తేనే పెడతాడు."

"రోగంవస్తే సరేనండి! అంతకు మునుపు నేను అతన్ని అనేకసార్లు బజార్లో చూశాను. ఒంట్లో బాగుండలేదని ఒకోరోజు సెలవుపెట్టి బజార్లో తిరుగుతున్నాడు. రెండు సార్లూ అట్లాగే కన్పించాడు. కాదనమనండి."

"ఏంవోయి బాబూరావు-నిజమేనా?"

"కన్పించేనండి. కాని నా వంట్లో బాగుండనిమాట కూడా నిజమేనండి. ఏదో అవసరంవుండి."

"చూశారా నేను చెప్పలేదూ? ఒకటి, రెండుసార్లు అతని మాటలు అబద్ధమని తేలేక, యింకెట్లా నమ్మేది? అసలు అదీ ముఖ్యం! పోనీ, సంజాయిషీ అడిగినప్పుడు ఎందుకు ఇవ్వలేదంట? నేనేమన్నా చేస్తానని భయపడతాడా? భయమున్న మనిషైనా యిట్లా సెలవులు పెట్టి బజారుల్లో తిరిగేది?"

బాబూరావు ఏదో అనబోయేడు, కాని మాట్లాడలేకపోయాడు.

"మనలో మనం సర్దుకుపోవడం మంచిది. తెగేదాక లాగడం అనవసరం. ఈసారికిట్లా పోనివ్వండి. ఇకనుంచి అతని ప్రవర్తన బాధ్యత నాది." అన్నాడు రాములుగారు మృదువుగా నే.

"మధ్య మీ బాధ్యత ఏమిటండీ? అతను పనిచేస్తున్నాడు, మేం డబ్బిస్తున్నాము. తిన్నంగా చేస్తాడా చెయ్యమనండి. చెయ్యక పోతే మానివెయ్యమనండి. అంతేగాని ఒంట్లో బాగుండలేదని పనికి రాకుండా వూళ్ళో తిరిగితే-"

"మీరట్లా తొందరపడతారనే అతను నిన్న సంజాయిషీ యివ్వడానికి భయపడ్డాడు."

"అంటే మేము మనుష్యులు కాదన్న మాట! మాకు తెల్సినదల్లా తొందరపడటమే నన్నమాట!"

అంతవరకు దీర్ఘాలోచనలో వున్న సోమేశ్వరం. గోపాల్రావు వైపు తిరిగి అన్నాడు, "నువ్వు లోపలికెళ్ళు గోపాలం! నేను చూస్తానులే యీ వ్యవహారం."

గోపాల్రావు మరో నిమిషం అక్కడ వుండి, సిగరెట్ ఒకటి వెల్గించుకుని, గొణుక్కుంటూ లోపలికి వెళ్ళిపోయాడు.

"చూడండి రాములుగారూ! మీరు చెప్పినట్లు యిలాంటి విషయాలు పరస్పర సహకారంతోటే జరుపుకుపోవాలి. జబ్బువస్తే తిప్పక సెలవు పెట్టవలసిందే, ఎవ్వరూ వద్దనరు. కాని చెప్పా చెయ్యకుండా మానేస్తే, మా పనంతా యిక్కడే ఆగిపోతుంది, చూడండి. అవతల 'కష్టమర్స్' చేతా మేం మాటపడాలి, యివతల ఆర్థికంగానూ నష్టపడాలి. అప్పటికప్పుడు యింకో మనిషిని వెతుక్కోవాలన్నా మాకు యిబ్బందే. పనివాళ్ళని యిబ్బంది పెట్టాలని మాకు ఎప్పుడూ వుండదు. మాకేవో నాలుగు డబ్బులు మిగలాలని, వాళ్ళూ బ్రతకాలని మా కోరిక కూడాను. అతను నిజంగా జబ్బుండే సెలవుపెట్టేడో, వేరే పనుండే మానేసేడో మీకూ నిజం తెలియదు, మాకూ తెలియదు. అందుకని మనం ఓ పనిచేస్తే బాగుంటుంది... అతన్ని ఓ 'మెడికల్ సర్టిఫికేట్టు' పంపించి వెయ్యమనండి. దానితో పాటు ఎన్నాళ్ళు సెలవు కావాలో అన్నాళ్ళకి ఓ సెలవు చీటీ జత చెయ్యమనండి. ఇందులోనూ దొంగ 'సర్టిఫికేట్లుంటాయి' కాని దానికి మన మేమీ చెయ్యలేం. ఇదే నాకు తోచిన మార్గం" అన్నాడు సోమేశ్వరం.

రాములుగారు తలవూపి "బాగుంది. మీరు చెప్పినది బాగుంది. కాని దీనివల్ల పనివాళ్ళకి మరికొంత అదనపు ఖర్చనుకుంటాను."

"అవొచ్చు. దానికి మన మేమీ చెయ్యలేం. వీళ్ళకి నిజాయితీ మీద ప్రేమ పుట్టించడం కాదుగా మాపని. అది వీలుంటే మీరు చెయ్యాల్సిన పని. ఇటువంటి దొంగ 'కేసులు', దొంగ సెలవులు ఎక్కువ కాకుండా చూసుకోడమే మా పని" అనివాడు సోమేశ్వరం.

"అవును. గాని వాళ్ళు మిమ్మల్నెట్లా నమ్మతున్నారో, మీరూ అట్లాగే వాళ్ళను నమ్మడం, ఉభయుల సఖ్యతా గట్టిపడటానికి మార్గమేమో?"

"మంచిదే కాని వాళ్ళు మమ్మల్ని నమ్మనదేది? నిజం చెబితే సెలవు దొరకదని ముందే భయపడి అబద్ధాలు ఆడతారు. సంజాయిషీ అడిగితే సమాధానం యివ్వకుండా కూడా 'లీడర్స్' దగ్గరకు పోతారు. అయినా నేనొకటి అడుగుతాను, చెప్పండి! ఈ చిన్న వ్యవహారంలో మీరు యింతదూరం రావాలా? నిన్న ఏదో సమాధానం యిచ్చేస్తే ఇవేళ్టి యీ 'మెడికల్ సర్టిఫికేట్సు' పుట్టేవి కాదు గదా?"

"మీరేదో చేస్తారని వాడు భయపడ్డాడులెండి. సరే, అట్లాగే సర్టిఫికేట్ తీసుకొని పంపించవోయి, బాబూరావు. మరివస్తా - సెలవండి!" అంటూ లేచి నమస్కరించి వెళ్ళిపోయేడు రాములుగారు, ఆ వెనకనే బాబూరావూను.

సిగరెట్ రెండు మూడు దమ్ములులాగి కొంచెంసేపు మౌనంగావుండి, "మాస్టూన్నావ్ గదా మా అదృష్టం!" అనివాడు సోమేశ్వరం.


మీరు ఎప్పుడు రుచి చూడని చాలా మంచికాఫీ...




స్టేన్స్ ఎర్రలేబిల్ ప్యూర్‌కాఫీ మీకు కోరిన రుచి, బలము నాణ్యతేగాక ఎన్నో కప్పుల కాఫీకూడ యిచ్చును. ప్రతి ప్యాకేజీపై స్టేన్సు పేరు చూచి మరీ కొనండి. సాటిలేని నాణ్యతకు అదే మీగ్యారంటీ దాని తాజాదనము చెడకుండా గాలి చొరవట్లు ½ పౌ. 1 పౌ. 3 పౌ. 7 పౌ. 14పౌ & 20 పౌనుల టిన్నులలో ప్యాక్ చేయబడినది.

నేడే ఒక టిన్ను కొనండి. ఎర్రలేబిల్ ప్యూర్ కాఫీనే కోరండి.

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్,
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

ఏజెంట్లు: మహబూబ్ నగర్ మెసర్సు ముత్యాలూ & సన్సు జనరల్ మర్చంట్సు. మహబూబ్‌నగర్.

డిస్ట్రిబ్యూటర్లు: పశ్చిమగోదావరి. మెసర్సు శ్రీపాద నరసింహం బ్రదర్సు. జనరల్ మర్చంట్సు. పాలకొల్లు, ఏలూరు.

Stanes
స్టేన్స్ ఎఱ్ఱ లేబిల్ ప్యూర్ కాఫీ
ప్రతి యొక్కరు కొనదగు చక్కని కాఫీ

# ★ అవసరాలు ★

"నీకంటె ఓవిధంగా నేనే అదృష్టవంతుణ్ణోయి." అన్నాను. 'ఏం! ఓవిధంగా అంటావేం? అన్నివిధాలా అను. అయినా ఆ ఒక్క విధం ఏదెయ్యది?" అన్నాడు సోమేశ్వరం.

"మన స్వంతానికి ప్రెస్ లేకపోవడం, దానివల్ల నష్టం వస్తుందేమోననే భయంబు ఆవంతైనా లేకపోవడం అదొక్కటే అదృష్టం."

"ఓరి...ఓరి..." అని భుజంమీద చరిచి మరీ నవ్వాడు విరగబడి. నవ్వును ఆపుకొని- "అదిసరేగాని పూళ్ళోనే వుండి కూడా కనిపించవేమిరా? ఇవ్వేళ ఇట్లా వెతుక్కుంటూ వచ్చేవేం?"

"ఇంకేముంది మనకి ఆపద్బాంధవుడవు నువ్వుతప్ప మరెవ్వరు? మళ్ళీ అర్జంటుగా ఓ వందకావలసి వచ్చింది. క్రిందటిసారి యిచ్చినట్టే యిది తొందరగానే ఇచ్చివేస్తా."

"సరే అదంతా ఎందుకులే. రేపు ఉదయం వరకు ఆగగలవా?"

"ఓ! రేపు మధ్యాహ్నంలోగా అందితే చాలు" అన్నాను.

"సరే ఉదయం 9 గంటలకల్లా ప్రెస్‌కిరా యిస్తా."

"థాంక్సు! మరి వస్తా...ఇంకా వూళ్ళో పనుంది."

"అదేం...ఆఫీసుకు పోవడం లేదా? సస్పెన్షన్‌లో వున్నావేంరా?"

"ఛ! ఛ! సెలవ్ రా!"

"ఎన్నాళ్లు? దేనికి? నవల ఏమైనా రాస్తున్నావా?"

"నీకన్నీ పరిహాసాలే! అన్నాల్లనుంచీ ప్రయత్నిస్తూంటే ఆఖరికి పదిహేనురోజుల సెలవ మొన్నటికొచ్చింది. అదయినా తెగించి నేను దొంగ టెలిగ్రాం 'వైజాగ్' నుంచి ఇప్పిస్తే. ఇంతకీ మామరదలు పెళ్ళి మనం లేకుండానే అయిపోయింది! మా కుర్రాడి పుట్టినెంట్రుకలు మనం లేకుండానే తీయించివేశారు! రేపురాత్రికి అర్జంట్‌గా హైద్రాబాద్ వెళ్ళాలిసిన పని వుంది— అందుకే నిన్ను డబ్బు అడిగింది."

"అంతేరా గవర్నమెంట్ సర్వీసంటే అంతేరా! మరిపోయిరా, రేపు తప్పకుండా యిస్తాను."

మరునాడు ఉదయమే 9 గంటలు కొట్టడమేమిటి, నేను ప్రెస్‌స్‌కి వెళ్ళడమేమిటి రెండూ వకేసారి జరిగేయి.

అంతకు క్రితం సోమేశ్వరం కూర్చుని వున్న సీటులో గోపాలరావు కూర్చుని వున్నాడు.

"సోమేశ్వరం లేడండీ?" అడిగాను ఆదుర్దాతో.

"లేరండీ! ఆయనకు వంట్లో బాగుండ లేదుట. ఇవ్వేళ ప్రెస్‌కి రానని యిప్పుడే కబురు పంపించేరు. మీరొస్తే యింటికి రమ్మన్నారు."

"అట్లాగా! థాంక్సు" అని సోమేశ్వరం ఇంటికి హుటాహుటిగ వెళ్ళాను.

సోమేశ్వరం ఇంట్లో లేడుగాని, లోపల నుంచి అతని భార్య వచ్చి చెప్పింది. "ఇప్పుడే బజారుకు వెళ్ళారు. కూర్చోండి, వచ్చేస్తారు."

హాల్లో కుర్చీలో కూర్చుని బల్లమీది పత్రికలు తిరగ వేస్తూండగానే, సోమేశ్వరం చంకను, చేతుల్లోను, పార్సెల్సుతో ప్రత్యక్షమయ్యాడు నవ్వుతో.

"ఓ-వచ్చేవా! వెళ్ళిపోతావేమోనని భయపడ్డాను. కూర్చో-ఇప్పుడే వస్తాను. పిల్లలు గోలచేస్తూంటే ఏవో 'టాయ్స్' కొనుక్కొద్దామని బజారుకెళ్ళెను" అంటూ లోపలికి వెళ్లి పార్సెల్సు పడేసి తిరిగి వచ్చి హాలుకుర్చీలో చేర్లబడ్డారు.

"ఏమిటి కథ-ఎంతసేపయ్యింది వచ్చి?" అంటూ.

"ఆ-ఎంత-ఓ పావుగంట. నీ కోసం ప్రెస్‌కి వెళ్లాను. నీ వంట్లో బాగుండలేదనీ, ప్రెస్‌కి రావని తెలిసి ఇట్లా వచ్చేను" అన్నాను.

"ఆ! రోజూ అక్కడ ఎవరు కూర్చుంటాడు? ఒక టీడియస్ ఎఫైర్! పైగా యివ్వేళ మా ఫ్రెండ్స్ కొందరు బెంగుళూర్ నించి వస్తున్నారు. అది సరేగాని కాఫీ త్రాగావా? లలితా మా ఇద్దరికీ కాస్త కాఫీ పంపుదూ...ఇదిగో నువ్వు అడిగిన డబ్బు...వందేనా? తీసుకో."

ఇంటికి రాగానే మా ఆవిడను పిల్చి 50 రూపాయలు చేతిలో పెట్టి "నువ్వు చేబదుళ్లు చేసిన బాకీలన్నీ తీర్చివెయ్యి తెల్సిందా? మరెప్పుడూ అట్లాంటి పనులు చెయ్యకు. 50 రూపాయలు చేబదుళ్లా? రెండు నెలలకి సాకు సిగరట్లకి కూడా అంత డబ్బవదే-" అంటూ కాస్త అథారిటీ చెలాయించాను.

కిక్కురు మనకుండా డబ్బు తీసుకుని వంటింటిలోకి వెళ్లిపోయిందామె.

తిన్నగా నేను గుంటూరు వెళ్లి మిగతా డబ్బుతో ఇంగ్లీషు నావెల్స్, కథలు కొనుక్కొని సాయంత్రానికి తిరిగి వచ్చేను ఇంటికి.

ఎదురుగా మా ఆవిడ కోయంబత్తూర్ చీరతో ధగధగలాడుతూ ప్రత్యక్షమయింది.

చంకలోని పుస్తకాల పార్సెల్ క్రింద పడినా, అట్లాగే తెల్లబోయి చూస్తూ "ఎక్కడిదిది?" అన్నాను.

"ఎక్కడిది అంటారుగాని, ఎంత బాగుంది అనరుకదా?" అన్నది.

"చాల్లేగాని, మీ నాన్నగారు ఎవరిచేతైనా యిచ్చి పంపించారా?"

"మా నాన్నగారికెందుకు ఆరోపిస్తారు ఈ గొప్పని, మీకే వుంచుకోండి-మీ డబ్బులో కొన్నదే."

"నా డబ్బా-ఏ డబ్బు-ప్రొద్దున్న ఇచ్చిన డబ్బే! ఎంత అబద్ధమాడావు? చచ్చిచెడి అప్పుతెచ్చేనుగదా నీ బాకీలు తీరుద్దామని..."

"అంత కష్టపడి తెచ్చిన డబ్బుతో కొన్న పుస్తకాలేవా అట్లా క్రింద పారేశారు! ఉండండి-తియ్యనియ్యండి."

అవతల పూరిపాకలోనుంచి కిలకిలా నవ్వులు విన్పించేయి. ఆలోచన వకటి మెరిసింది చటుక్కున.

"ఆ పాకలో ప్రెస్ పనిచేసే అతని పేరేమిటో తెలుసా-వాళ్ళు మనింటికి నీళ్లకు వస్తూంటారుకదూ?"

"అవును. బాబూరావు అని వాళ్లి మనసులమ్మ చెబుతూంటుంది."

"కోపమంతా పటాపంచలవగా నవ్వేశాను నేను. మా ఆవిడ కూడా చీరకోసం అంత అబద్ధం ఆడేక నాతో శ్రుతికల్పక ఏం చేస్తుంది పాపం! ★


RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.

ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాదు - 2



